విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
సోమవారం 3, మార్చి 2025

## మాజీ కౌన్సిల్ సభ్యులు పిల్లా సుజాత ఇంట్లో చోరీ

**విశాలాంధ్ర-బొబ్బిలి :** పట్టణం పాత బొబ్బిలి దగ్గర్లో ఉన్న సాయి శర్వాణి రియల్ ఎస్టేట్స్, పెట్రోల్ బంక్ వెనక నివాసం ఉంటున్న ఉన్న మాజీ కౌన్సిలర్ పిల్లా సుజాత, భర్త, రామారావు ఇంట్లోగుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి తాళం కప్ప పగలగొట్టి ఇంటిలో వస్తువులు, సుమారు 16 వేల నగదు చోరీకి గురైనట్లు బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.ఇంట్లో ఉన్న 16వేల రూపాయలు నగదు తో పాటు సీసీ ఫుటేజ్ హార్డ్ డిస్క్, స్లాబ్ కాంక్రీట్ డ్రిల్లింగ్ మిషన్, మరియు కటింగ్ మిషన్, హెరాల్ వేసే డ్రిల్లింగ్ మిషన్, దొంగలు దోచుకుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు తెలిపారు.

## ఘనంగా జాతర ప్రారంభం... పోటెత్తిన భక్తజనం

**విశాలాంధ్ర - చీపురుపల్లి :** చీపురుపల్లిలో వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి 27వ జాతర మహోత్సవాలు ఆదివారం వేకువ జాము నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు గవిడి నాగ రాజు, ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఆదివారం వేకువజాము ఒంటిగంట నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు వద్ద ఇటువంటి తోపులాట్లు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేకించి ఉచిత దర్శనం, పది రూపాయలు 20 రూపాయలు 50 రూపాయలు 100 రూపాయల దర్శనం టికెట్లను భక్తులు విరివిగా కొనుగోలు చేసుకున్నారు. ఉచిత దర్శనానికి సంబంధించిన క్యూ లైన్‌లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అత్యవసర చికిత్సల కొరకు వైద్యానికి సంబంధించిన ప్రత్యేక శిబిరంతోపాటు, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ సిబ్బందికి సంబంధించిన ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు కార్యనిర్వహణ అధికారి ఆయనకు అధికారికంగా ఘన స్వాగతం పలికారు. అదే విధముగా మాజీ ఎంపీ చంద్రశేఖర్ కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకో వడంతో కమిటీ నిర్వాహకులు ఆలయ కమిటీ అధికారులు బెల్లాలకు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనాన్ని చేయించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాతర ప్రాంగణంలో అందుబాటులో త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. చీపురుపల్లి మూడు రోడ్ల కోడలి నుండి బాగున్నారా నియంత్రణ చేస్తూ వాహనాల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. డి.ఎస్.పి రాఘవులు పర్యవేక్షణలో సుమారు 700 మంది పోలీస్ సిబ్బంది జాతరలో ప్రతిష్ట బందోబస్తును నిర్వహించారు.

## రాష్ట్ర బడ్జెట్లో అంకెలు ఎక్కువ... సంక్షేమం తక్కువ

**కనిపించని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్ఫూర్తి**
**డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు**

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** దళిత బహుజన శ్రామిక యూనియన్, దళిత ఆర్థిక అధికార ఆందోళన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట ప్రకారము జనాభా నిష్పత్తి ప్రకారం ఈ బడ్జెట్లో నిధులు కేటాయింపులు లేవని, రాష్ట్ర బడ్జెట్లో అంకెలు ఎక్కువ - సంక్షేమం తక్కువ అని తెలియజేశారు. మొత్తం వార్షిక బడ్జెట్ 3,22,359 కోట్లు లో డెవలప్మెంట్ వ్యయం ప్రత్యేకంగా పేర్కొనక పోవడం నీతి అయోగా ఆదేశాలకు తిలోదకాలు ఇచ్చారని చెప్పారు. ఈ వార్షిక బడ్జెట్‌లో ఎస్సీలకు 20,281 కోట్లు, ఎస్టీ లకు 8160 కోట్లు కేటాయించి అందులో అత్యధిక భాగం సాధారణ పథకాలకు ఇచ్చి, ఎస్సీ ఎస్టీలకు నేరుగా ఉపయోగ పడే పథకాలకు కేటాయింపులు తగ్గించారన్నారు. కేటాయించిన ఎస్సీ కాంపోనెంట్ నిధుల్లో 20,281 కోట్లలో 7,610 కోట్లు మాత్రమే నేరుగా ఉపయోగపడే పథకాలకిచ్చి, నేరుగా ఉపయోగపడని పథకాలకు 12,671కోట్లు కేటాయించడం, ఎస్టీలలో 8160 కోట్లలో నేరుగా ఉపయోగపడే పథకాలకు 3215 కోట్లు మాత్రమే కేటాయించి నేరుగా ఉపయోగ పడని పథకాలకు రూ.4945కోట్లు కేటాయించడం వలన స్వర్ణాంధ్ర విజన్‌లో దళిత ఆదివాసీల సమగ్ర అభివృద్ధి ఎలా సాధ్యంమని అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్ఫూర్తి కొరవడిందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలుకు గత సంవత్సర బడ్జెట్ 97.13 కోట్లుకు నుండి 98.68 కోట్లు నామ మాత్రంగా పెంచారన్నారు. ఉన్నత విద్యకు 200కోట్లు నుండి 383.35 కోట్లు నిధుల పెంపు హర్షణీయమే గాని, ఈ బడ్జెట్లో దళిత ఆదివాసీలకు తీవ్ర నిరాశనం మిగిల్చినందున రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై జరిగే చర్చలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై దృష్టిని కేంద్రీకరించి బడ్జెట్ను సవరించి దళిత ఆదివాసీలకు సామాజిక, ఆర్థిక ఆర్థిక అభివృద్ధికి నిర్దిష్ట చర్యలు తీసుకొని, బడ్జెట్ కేటాయింపులు సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మొందూరు సూర్య చంద్ర, దళిత బహుజన శ్రామిక యూనియన్ ప్రతినిదులు బెల్లాన రమ్య, వంగలపుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీదుకు రూ.50 వేల గౌరవ వేతనం చెక్కు పంపిణీ : ఎమ్మెల్యే కొండ్రు

**విశాలాంధ్ర-రాజాం :** రాజాం జామియా మసీదుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 50000 వేల రూపాయల గౌరవ వేతనం చెక్కును ఇమామ్ యండి యస్సీన్, మెజర్ అబ్ రహీమ్ కు అందజేసి,పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీతోనే ముస్లింమైనార్టీలకు సంక్షేమం జరుగుతుందన్నారు.మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లకు, మౌజమ్‌లకు నెలనెలా గౌరవ వేతనం చెల్లించే పథకాన్ని 2016లో ప్రారంభించిన ఘనత చంద్రబాబుదని గుర్తుచేశారు.గతంలో చంద్రబాబు ముస్లింల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం 13వందల కోట్లరూపాయలు ఖర్చుచేయడం జరగిందన్నారు.గత వైసీపీ పాలకులు మైనార్టీల అభ్యున్నతిని గాలికి వదిలేసి వారికి కేటాయించిన నిధులు సైతం పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.మౌజం, ఇమామ్ లకు నిలిచిపోయిన గౌరవ వేతనం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్నమన్నారు.ఇప్పటికే 45 కోట్లు విడుదల చేయడం జరిగిందని కోండ్రు అన్నారు. మసీదులకు గౌరవ వేతనం కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, పిన్నింటి మోహనరావు, కిమిడి అశోక్ కుమార్, గురవాన నారాయణ రావు, దూబ ధర్మారావు, పొట్నూరు లక్ష్మణ, వావిలపల్లి నాగ భూషణ రావు, కేత శంకర్, ధనుంజయ, శాసపు రమేష్ కుమార్, మజ్జి గణపతి,మరిపి జగన్ మోహన్ రావు, గురవాణ రమేష్, మక్క అప్పల నాయుడు,పొగిరి సురేష్ బాబు, సలాది మహేశ్వరరావు, గంది గోపీ తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై మండల కమిటీ ఒక్కటే ఉండాలి

**మండల టీడీపీ నేతలకు మంత్రి శ్రీనివాస్, కోళ్ళ సూచన**
**అసెంబ్లీల పునర్విభజన నేపథ్యంలోనే వ్యూహం..!**

**విశాలాంధ్ర-జామి :** త్వరలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల పునర్విభజన జరగనున్నాయని భోగట్టా. ఈనేపథ్యంలో రాష్ట్ర సెర్ప్, ఎన్ఆర్ఐ, ఎంఎస్ఎంఇ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో తన నియోజకవర్గంలోని పలు మండలాల నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసమావేశంలో జామి మండల నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలం అంతా ఎస్‌కోట నియోజకవర్గంలో సగం గ్రామాలు, గజపతినగరం నియోజకవర్గంలో సగం గ్రామాలు ఉండడంతో తప్పని పరిస్థితిలో మండల టీడీపీ కమిటీలు సైతం రెండు వేయడం జరిగిందని, కానీ త్వరలో మండలంలోని అన్ని గ్రామాలు ఒకే నియోజకవర్గంలోకి రానున్నాయని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని సరిచేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జామి మండలంను పూర్తిగా ఒక్కటిగానే చేయడం జరుగుతుందన్నారు. అయితే ఇప్పటినుంచే నేతలు ఆలోచన చేసి ఒకే కమిటీగా ఏర్పడాలని సూచించారు. అటు ఎస్‌కోట నియోజకవర్గంలోని టీడీపీ నేతలు, ఇటు గజపతినగరం నియోజకవర్గంలోని నేతలు కలిసి చర్చించుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు. మరోవైపు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ సైతం ఇదే విషయాన్ని మండల పెద్దలకు తెలియజేసారు. మంత్రి, ఎమ్మెల్యేలు స్వయంగా ఆదేశించడంతో ఇప్పుడు మండల పార్టీ పెద్దలు ఆలోచనలు చేస్తున్నారు. ప్రస్తుతం జామిలో రెండు టీడీపీ మండల కమిటీలు ఉన్నాయి. వాటిలో ఒక కమిటీ ఎస్‌కోట నియోజకవర్గంలోని 13 గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మరో కమిటీ గజపతినగరంలోని 12 పంచాయతీ గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ విషయమై మండల పార్టీ అధ్యక్షునిగా ఉన్న (గజపతినగరం) పోలిపర్తి స్వామినాయుడును వివరణ కోరగా ఒక కమిటీగా ఉండాలన్న విషయం వాస్తవమేనని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు.

## వృధాగా నీటి ప్రవాహం... శిథిలావస్థకి చేరుకున్న వాటర్ ట్యాంక్

**ఏక్షణాన్నయినా కూలవచ్చునని భయపడుతున్న సమీప వాసులు**

**విశాలాంధ్ర-శృంగవరపుకోట :** మండలంలోని పెద్దఖండేపల్లి గ్రామ పంచాయితీ కేంద్రంలో వున్న రక్షిత మంచినీటి సరఫరా పథకంలో మంజూరైన వాటర్ ట్యాంక్ గతంలో నిర్మించారు. ట్యాంక్‌కు వచ్చే తాగునీరు తాటిపూడి జలాశయం నుండి, గ్రామంలో బోరు బావినుండి మంచి నీరు సరఫరా అవుతుంది. జలసిరి పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి నిర్మాణం చేపట్టారు. అయితే ఒకవైపు తాటిపూడి నుండి సరఫరా అయ్యే మంచినీరు గ్రామంలో ఉన్న బోరుబావి నుండి వచ్చే మంచినీరు వాటర్ ట్యాంక్ లో ఒకేసారి సరఫరా అవటంతో వాటర్ ట్యాంక్ పూర్తిగా నిండి కింద పైప్ నుండి వృధాగా పారుతున్న నీరు వలన ట్యాంక్ పిల్లర్స్ కింద భారీగా నీరు చేరి గుంతలుగా ఏర్పడి శిథిలావస్థకు చేరుకునే విధంగా తయారు అయింది అని గామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దఖండేపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి నేటికి 40 సంవత్సరాలు గడుస్తుందని ట్యాంక్‌లో మంచినీరు పూర్తిస్థాయిలో నిండినప్పుడు గ్రామంలో మంచినీటి కొళాయిలు ద్వారానీటిని సరఫరా చేయకుండా మంచినీటిని వృధాగా పోని స్తున్నారని దీనివలన వాటర్ ట్యాంక్ ప్రమాదస్థితికి చేరుకుందని. వాటర్ ట్యాంక్ పక్క నుండి స్థానికులు నడిచి వెళ్ళినప్పుడు ట్యాంక్ మీద నుండి సిమెంట్ పెచ్చులు పడుతున్నాయని. ఈ ట్యాంక్ జనావాసాల మధ్య ఉండటంతో ఏక్షణాన్నైనా ప్రమాదం జరగవచ్చును అని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు నీళ్లు నిలువ అవటంతో దోమలకు నిలయంగా మారి జ్వరాల బారిన పడుతున్నామని అన్నారు . ఇప్పటికైనా గ్రామపంచాయతీ మరియు రక్షిత మంచినీటి అధికారులు చొరవ తీసుకొని వృధాగా పోతున్న మంచినీటిని కుళాయిల ద్వారా గ్రామంలో సరఫరా చేసి సరఫరా చేయాలని ట్యాంక్ క్రింది భాగంలోమంచినీటి నిల్వ లేకుండా చేసి ట్యాంక్ పైనుండి రాలుతున్న సిమెంట్ పెచ్చులు రాలకుండా మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరారు.

## కొండ్రును మర్యాదపూర్వకంగా కలిసిన భాజపా జిల్లా అధ్యక్షులు

**విశాలాంధ్ర-రాజాం :** ఈరోజు రాజాం ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు కొండ్రు మురళీమోహన్‌ని మర్యాదపూర్వకగా కలిసిన భారతీయ జనతా పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, కూటమి బలోపేద్దాం గురించి చర్చించినట్లు జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ తెలిపారు.

## ఎన్‌సీసీ-ఏ సర్టిఫికెట్లకు పరీక్ష నిర్వహణ

**విశాలాంధ్ర-చీపురుపల్లి :** ఎన్సిసిలో ఏ సర్టిఫికెట్ పొందుట కొరకు ఆదివారం చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ మామిడి శ్రీనివాసరావు, 3ఎ నావెల్ యూనిట్ నుండి పెట్టి ఆఫీసర్ అనిల్ కుమార్‌ల పర్యవేక్షణలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఎన్సిసిలో డ్రిల్‌కి సంబంధించి పరీక్షలు నిర్వహించగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాత పరీక్షలు నిర్వహించారు. జూనియర్ డివిజన్ 25 బాధ్యత సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షలలో 53మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. ఈకార్యక్రమంలో ఎన్సిసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదమానాపురం గ్రామంలో వరికుప్పలు దగ్ధం

**విశాలాంధ్ర-దత్తిరాజేరు :** మండల పరిధిలో గల పెదమానాపురం శివాలయం వద్ద రైతులు దుద్ది రమణ, చుక్క రాము, సబ్బి మంగమ్మ, చిల్ల ఈశ్వరరావులు, నలుగురు రైతులు నిల్వ ఉంచుకున్న వరి ధాన్యం కుప్పలు ఆదివారం ఎండ తీవ్రతకు ఒకదానికొకటి నిప్పంటు కొని దగ్ధమయ్యాయి వెంటనే గ్రామస్తులు ఫైర్ ఇంజన్‌కి కాల్ చేయగా హుటాహుటిన మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా అదుపు చేసారు. రైతులు సంవత్సరమంతా పండించిన పంట కాలిపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు. సంబంధిత డిపార్ట్మెంట్ నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని టిడిపి నాయకులు జి రామసత్యం, గ్రామస్తులు కోరారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ :** నగరంలోని పల్లె వీధిలో నిర్మించిన కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనధారణ, మండపారాధనలు, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, క్షీరాధివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సత్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. గ్రామ, వార్డ్ పెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-రాజాం :** మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆదివారం రాజాం తెదేపా కార్యాలయంలో రేగిడి మండలం కొర్లవలస గ్రామానికి చెందిన బంకి లక్ష్మీ అనే మహిళ ఇటీవల అనారోగ్యం కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆమె చికిత్స నిమిత్తం రూ.81000 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత మహిళలు ఎమ్మెల్యే పంపిణీ చేసారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేదలకు మెరుగయిన వైద్యసేవలు అందించేందుకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కిమిడి అశోక్ కుమార్,దూబ ధర్మారావు, పొట్నూరు లక్ష్మణ,తదితరులు పాల్గొన్నారు.

## రాజమ్మతల్లి గుడికి మాజీ ఎంపీపీ విరాళం

**విశాలాంధ్ర-డెంకాడ:** నెల్లిమర్ల నియోజకవర్గం నెల్లిమర్ల మండలం ఒమ్మి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు అక్కివరం తన స్వగ్రహంలో ఆలయ కమిటీ సభ్యులకు 20,000 (ఇరవై వేల రూపాయలు) విరాళం అందజేశారు.

## రోడ్డు మీదే బోరు.. పట్టించుకునేవారు లేరు..

**విశాలాంధ్ర-జామి :** మండలంలోని చింతాడ గ్రామంలో ఓ వీధిలో రహదారి మధ్యలో భోరు తీసారు.. ఇదేమిటని అనుకుంటున్నారా.. ఇది నిజమేనండి.. ఎవరయినా ఇంటి గల వ్యక్తులు తమ సొంత ఇంటికి బోరు తీసుకోవాలని భావిస్తే ఈశాన్యం మూల లేదా వాస్త ప్రకారం ఇతర ప్రదేశాలలో బోరును తవ్విస్తారు. కానీ గ్రామంలోని ఓ ఇంటిగల వ్యక్తి తన ఇంటి ప్రదేశంలో కాకుండా ఏకండా రోడ్డు మధ్యలో బోరును తవ్వించేసాడు. చుట్టుపక్కల వారంతా చూసి ఇదేమి చోద్యం అంటూ ఆశ్చర్యపోయారు. మరికొందరు ఇదేమిటని అడిగితే నీదిక్కున్న చోట చెప్పుకోమన్నారని ఆరోపిస్తూ చివరకు పంచాయతీ కార్యదర్శికి, మండల పంచాయతీ విస్తరాణాధికారికి ఫిర్యాదులు చేసుకోవాల్సి వచ్చింది. తీరా అధికారులు వచ్చి చూసి వెళ్ళిపోయారు. ఇంటి గల వ్యక్తులను మందలించారు. కానీ బోరు మూసివేయడం చేయకపోవడంతో గ్రామంలోని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. అధికారులే ఆలోచన చేస్తే ఇక సామాన్యుని పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై స్థానిక టీడీపీ నేత బాలాజీ మండల పార్టీ ప్రధానకార్యదర్శి వర్రిరమణ దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం ఎంపిడివో దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎస్సై సుదర్శన్

**మంగళపాలెంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన... 51యూనిట్ల రక్తం సేకరణ**

**విశాలాంధ్ర-కొత్తవలస :** కొత్తవలస మండలం మంగళపాలెం జంక్షన్ వద్ద ఎం.జీ.పి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 12వ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖకు చెందిన వందేభారత్ బ్లడ్ బాంక్, ఛత్రపతి శివాజీ బ్లడ్ బాంక్ సంయుక్తంగా దాతలనుంచి రక్తాన్ని సేకరించారు. 51మంది యువకులు రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన మద్దాల బాలాజీ, ఎం.జీ.పి యూత్ సభ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన 12వ రక్తదాన శిబిరాన్ని ముందుగా కొత్తవలస ఎస్సై సుదర్శన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని కొనియాడారు. స్వచ్చందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువతను ఎస్సై ఆయన అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఎం.జీ.పి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోజుకు రూ.కోటి వసూళ్లు లక్ష్యంగా కార్యాచరణ

**నగర పాలక కమిషనర్ నల్లనయ్య**

**విశాలాంధ్ర-విజయనగరం :** ప్రతిరోజు కోటి రూపాయలు పన్ను వసూలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ ద్వారా కృషి చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆదివారం పన్ను వసూళ్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో అన్ని ప్రాంతాలలో సిబ్బంది పన్ను వసూళ్ల ప్రక్రియను చేపట్టారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ కే అప్పలరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కార్యదర్శులు మొండి బకాయిలను వసూలు చేసేందుకు సిద్ధమయ్యారు. అధిక మొత్తంలో పన్ను బకాయి ఉన్న దుకాణాలను సీజ్ చేశారు. కొంతమంది తమ బకాయిలను వెంటనే చెల్లించారు. మరికొందరు ఆన్లైన్ ద్వారా చెల్లింపులను చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పన్ను వసూళ్ళను వేగవంతం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామన్నారు. వీరంతా నగర వ్యాప్తంగా పన్ను బకాయి దారుల వద్దకు వెళ్లి చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నారు. పన్ను బకాయిలను చెల్లించని దుకాణాలను మూసివేస్తున్నామన్నారు. అలాగే గృహ సముదాయాలు ఎవరైతే పన్ను చెల్లించనట్లయితే అట్టి గృహాలకు నీటి సరఫరాను నిలుపుదల చేస్తున్నామన్నారు. విద్యుత్ కనెక్షన్లు కూడా నిలుపుదల చేస్తామని స్పష్టం చేశారు. కావున ప్రజలందరూ ఆస్తి, ఖాళీ స్థలాలు, కొళాయి పన్నులను త్వరితగతిన చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## నాయీ బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వంతో గుర్తింపు

**నాయీ బ్రాహ్మణ బిసి సాధికార కమిటీ సభ్యులు చిలకలపల్లి హర్షం**

**విశాలాంధ్ర-బొబ్బిలి :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చినా హామీలో భాగంగా నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి అభివృద్ధికి గత ఎన్నికల మేనిపెస్టో ప్రకటించిన విధంగా ఒక్కొక్క సంక్షేమ కార్యక్రమం అమలుపరుస్తూ ఇది మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం చంద్రబాబుకి జిల్లా పార్లమెంట్ నాయిబ్రాహ్మణ బిసి సాధికార కమిటి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర శాసన సభలో చట్టం చేసి నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ దేవాలయాల నందు తప్పనిసరిగా ఒక సభ్యుని నియమించుట, దేవాలయాల్లో తలనీలాలకు సంబందించి టికెట్ రేటు 25 రూపాయలు నుండి 40రూపాయలకు పెంచుట, అత్యంత ప్రతిష్టాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి సభ్యునిగా నాయి బ్రాహ్మణను నియమించుట, అలాగే మెదట విడతలోనే నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ మరియు డైరక్టర్‌లను ఏర్పాటు చేయుట, ఇప్పుడు ఈ బడ్జెట్‌ల్లో నాయి బ్రాహ్మణ సంక్షేమం గురించి 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వటం, అలాగే ఆదరణ పథకం మల్లా అమలు పరుచటకు 1000కోట్లు కేటాంచడం చాల హర్షదాయకం అలాగే బిసి లకు అభ్యున్నతికి గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయునటువంటి సుమారు 47,457వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించి బిసిలకు తెలుగుదేశం పార్టీ పెద్ద పీత వేసిందని అన్నారు.

## ఒంటరి వృద్ధులకు నిత్యవసరాలు, వస్త్రాలు పంపిణీ

**విశాలాంధ్ర-కొత్తవలస :** మండలలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో ఉన్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు, వస్త్రాలను ఆదివారం దాతలు శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు, జిల్లా వాలీబాల్ అధ్యక్షులు గవర సూరిబాబు, జనసేన నాయకులు రామదుర్గ, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ, ట్రస్ట్ సభ్యుల సహకారంతో పంపిణీ చేసినట్లు ఓప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, శ్రీనాదు రామకృష్ణ వాసవి దంపతులు, ఉషశ్రీ, ట్రస్ట్ సభ్యులు గోవిందరావు, నగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-భోగాపురం :** అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నాయకులు ఆర్థిక సహాయం అందించారు. మండలంలో రాజాపులోవ గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో జంకాల అప్పన్న అనే వ్యక్తి పురిల్లు కాలి పోయింది. బాధితునికి సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగింది. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాదవి ఆదేశాల మేరకు భోగాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వందనాలు రమణ ఆధ్వర్యంలో భోగాపురం మండల జనసేన నాయకులు సహకారంతో అగ్ని ప్రమాద బాధితునికి పదివేల రూపాయలు, 10 వేల రూపాయల నిత్యవసర సరుకులు అందించారు . ఈ కార్యక్రమంలో సిహెచ్చి మెంబర్స్ బొల్లు త్రినాథ్, రాధాకృష్ణారెడ్డి, లంక సత్యనారాయణ, మాత నవీన్, రాంబాబు, దాల్ రెడ్డి, షణ్ముఖ సంతోష్, సురేష్, పండు, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన సంగమేశ్వర ఆలయం

విశాలాంధ్ర-వంగర : పవిత్ర పుణ్య క్షేత్రంసంగమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులుపోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా సంగాం సంగమేశ్వర స్వామి దేవాలయం జాతర జరుగుతున్న విషయం తెలిసిందే. ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఇటు సంగమేశ్వరుని వద్ద, అటు త్రివేణి సంగమం వద్ద భక్తులు తాకిడి ఎక్కువగా కనిపించారు. ఎక్కడ చూసినా భక్తులతో అంతా పులకించింది. సంగమేశ్వరుని వద్ద భక్తులు వేకువజాము నుండి దర్శించుకోవటం కనిపించింది. ఆలయం, త్రివేణీ సంగమం వద్ద భక్తులు స్నానాలు ఆచరించి సంగమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు, త్రివేణీ సంగమం వద్దకు చేరుకొన్నారు. భక్త జనం త్రివేణి సంగమం నాగావళి, సువర్ణముఖీ, వేగావతి మూడు నదులు కలిసేచోట నదీ స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు.

## భక్తులను ఆశీర్వదించిన చినజీయర్ స్వామి

విశాలాంధ్ర-చీపురుపల్లి : శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆదివారం నాడు చీపురుపల్లిలో తనను సందర్శించిన భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. చీపురుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు అందవరపు వారి ఇంటి ఉపనయన కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయ పురం లోని అందవరపు వారి ఇంట ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామిని పలువురు భక్తులు దర్శించుకున్నారు. చీపురుపల్లి గరివిడి నరకం రాజా ప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు ప్రముఖులు ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామిని దర్శించుకుని ఆశీర్వచనాలను తీసుకున్నారు.

## పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం శాఖా గ్రంధాలయం లో ఆదివారం చదవడం మాకిస్టం సందర్భంగా విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని స్థానిక గ్రంథాలయం అధికారి సి. హెచ్.కృష్ణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు డా. జాకీర్ హుస్సేన్, అల్లా ఉద్దీన్ అద్భుత దీపం మరియు నీతి కథలు, మరియు పద్యములు, గద్యములు చెప్పడం చదవడం జరిగింది. చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విద్యార్థులచే వార్త పత్రికలు, దిన పత్రికలు చదివించడం జరిగింది. ఈకార్యక్రమానికి పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో ఉడా కాలనీ ఫేజ్-3 పార్క్ లో ఆదివారం ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ నృషేన్ ఆదిత్య పాల్గొని గుండె సంబంధిత వ్యాధులు బిపి,షుగర్ వ్యాధి పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ జామి అప్పలసూరి, సెక్రెటరీ టీ.చిన్నారావు, కోశాధికారి కె.ఆదినారాయణ,స్థానిక ప్రజలు ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండ్రుకు పోలిపల్లి అమ్మవారు యాత్రకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాజాం : మాజీ మంత్రి రాజా నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ను పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ధర్మకర్తలు, సభ్యులు కలిసి. ఈనెల 9,10, 11వ తేదీలలో పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మకర్తలు, సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, పిన్నింటి మోహన రావు,కిమిడి అశోక్ కుమార్,గురవాన నారాయణ రావు, దూబ ధర్మారావు, పొట్నూరు లక్ష్మణ,వావిలపల్లి నాగ భూషణ రావు, కేత శంకర్,ధనుంజయ,శాసపు రమేష్ కుమార్,మజ్జి గణపతి,మరిపి జగన్ మోహన్ రావు, గురవాణ రమేష్, సలాది తులసీదాసు,మక్క అప్పల నాయుడు,పొగిరి సురేష్‌బాబు, సలాది మహేశ్వరరావు, అర్నిపల్లి వెంకటనాయుడు, గంది గోపీ, సలాది మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావులు మరమ్మతులపై ఈ-నెంబర్ తెలియపరచగలరు

విశాలాంధ్ర-రాజాం : ఈ రోజు రాజాం మండల పరిధిలోని బొద్దాం, అమరాం గ్రామంలలో త్రాగునీటి బోరు బావులు ను మరమ్మత్తులు చేయించడం అయినది. వేసవి లో త్రాగునీటి ఎద్దడి నివారణకు గాను మండల పరిషత్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనది కావున గ్రామలలో ఎక్కడైనా బోరు బావులు రిపేరు కాబడినచో వెంటనే కంప్లయింట్ కార్యాలయం లో ఉన్న ఈ ఫోన్ నెంబర్ 8790007877 కు ఫోన్ ద్వారా గాని,స్వయంగా గానీ పిర్యాదు చేసినచో 24 గంటలు లోగా మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని రాజాం ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు తెలియపరిచారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రపంచం ఆరోగ్యంగా ఉంటుంది : చిన్న జీయర్‌స్వామి

విశాలాంధ్ర-చీపురుపల్లి : మహిళల ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ప్రపంచం ఆరోగ్యంగా ఉంటుందని చిన్న జీయర్ స్వామి అన్నారు. ఆదివారం చీపురుపల్లి లోని రాధా మాధవ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైదిక ధర్మ ప్రచారం నిమిత్తం హెూమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవు లు వైదిక ధర్మం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఎక్కువమంది మహిళలు క్యాన్సర్ తో బాధపడుతున్నారని మహిళలు తమ ఆరోగ్యాన్ని తామే పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణపట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో 30 లక్షల మంది మహిళలకు ఉచితముగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని ఆయన తెలిపారు.. మహిళలకు సేవ చేసేందుకు ప్రతి గ్రామంలోనూ కనీసం 15 మంది మహిళలు ఒక యూనిట్‌గా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో వైదిక తత్వంతో పాటు సేవా తత్వం కూడా అవసరమై ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు ప్రస్తుత అవసరమైన క్యాన్సర్ పరీక్షలు నిర్వహణకు సేవలు అందించేందుకు మహిళలు ముందుకు వస్తే తమ సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన ఎక్విప్మెంట్ శిక్షణ ఇవ్వనున్నామని ఆయన అన్నారు. సేవా కార్యక్రమం చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని, అలాగే తమ సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన అన్నారు. 2007లోనే తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచితముగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందజేస్తున్నామని ఆయన అన్నారు.... నవ సమాజ నిర్మాణమునకు విద్య మేధాసంపతి, డబ్బు ఎంత అవసరమో, సామాజిక సేవాభావం కలిగి ఉండడం కూడా అంతే అవసరమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రాచీనకాలం నుండి పూర్వీకులు అవలంబిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలు నో ప్రతి ఒక్కరూ గౌరవించి కొనసాగించి కాపాడుకోవాలని ఆయన అన్నారు. పూర్వీకులు నేర్పిన సాంప్రదాయాల ద్వారా వ్యక్తిత్వము మంచి సాంప్రదాయం, మంచి గుణగణాలు పెంపొందు తాయని ఆయన అన్నారు. ఇటీవలకాలంలో యువత పూర్వీకులు చెప్పిన సంస్కృతి సాంప్రదాయాలను, నేర్పిన అలవాట్లను గాలికి విడిచిపెట్టడంతో హిందూ ధర్మం పట్ల విశ్వాసం తగ్గుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించినాడే హిందూ ధర్మంపట్ల విశ్వాసము పెరుగుతుందన్నారు. తద్వారా ధార్మికత పెంపొందించుకోవచ్చు నన్నారు. ఈకార్యక్రమంలో పలువురు మేధావులు వ్యాపారవేత్తలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోరాటం ద్వారానే మహిళలకు సమాన హక్కులు

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయగౌరి**

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కేవెల్ పురం ప్రజాసంఘాల కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ వీ లక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సుకి ముఖ్య వక్తగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకుల కే.విజయగౌరీ పాల్గొని మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేక మంది మహిళ కార్మికులు పోరాట ఫలితంగా వచ్చిందన్నారు. 1857 అమెరికా న్యూయార్క్ నగరంలో బట్టలు మిల్లులో పనిచేస్తున్న మహిళా కార్మికులు మహిళలకు ఓటు హక్కు కల్పించాలని, పని గంటలు తగ్గించాలని, పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు, వేతనాలు పెంపు, వారానికి ఒకరోజు సెలవు కావాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేశారన్నారు. ఈ పోరాటంలో 146 మంది మహిళా కార్మికులు చనిపోవడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ పోరాటం చేయడంతో వేరే గత్యంతరం లేక 1977లో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలు హక్కులు దినంగా జరపాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందన్నారు. దేశములో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయకపోవడం వలన పెరిగిన ధరలు కనుగుణంగా వేతనాలు పెరగకపోవడం వలన అప్పులతో కుటుంబాల్ని కార్మికుల నెట్టుకు వస్తున్నారన్నారు.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఉమామహేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులు పాటు చారిత్రక సమ్మె చేస్తే ఇప్పటికీ మన జీతాలు గాని, మన సమస్యలేవీ పరిష్కారం కాలేదని, ఎన్నికల మేనిఫెస్టోలో గ్రాట్యుటీ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అవుతుందని ఆమె తెలిపారు.ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ, సమతా రాష్ట్ర కన్వీనర్ జీ నిర్మల, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనసూయమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎస్ సమీరా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై చిన్నపిల్లలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, మణిపూరి సంఘటన, కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచార సంఘటన దీనికి నిదర్శనం అని, మహిళలకు రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని, ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి పైడ్రాజు, కమిటీ సభ్యులు కే ప్రభ, కుమారి, సిహెచ్ రూప, సుభాషిని, హైమా, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి వేగోటి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తోటలో దుర్గమ్మ ఆలయ ప్రతిష్ట

- ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే కోళ్ళ దంపతులు
- 5వేల మందికి అన్నసమారాధన

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని రామలింగాపురం(దేవాడ-ముసిరాం మధ్యలో) వద్ద స్వయంభువుగా వెలసి...శ్రీ ఉత్తరాంధ్ర కనకదుర్గమ్మగా ప్రసిద్ధి చెందిన (శ్రీ తోటలోదుర్గమ్మ) అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట మహెూత్సవ వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు, గురు భవాని ఏడువాక వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వేదపండితులు అంపోలు ఉమామహేశ్వర శర్మచే శాస్త్రోక్తంగా శ్రీ దుర్గా దేవి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్ట కార్యాక్రమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గమ్మతల్లి ఆలయ అభివృద్ధి కొరకు రూ.1,00,000ల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని భక్తిశ్రద్ధలతో సేవించారు. మధ్యాహ్నం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధనలో సుమారు 5వేల మంది భక్తులు పాల్గొన్నారు. చిన్నారులచే భరతనాట్య ప్రదర్శన, మహిళలచే కోలాటం, తోతపెద్దు ఉత్సవం వంటి కార్యక్రమాలతో సందడిగా వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, వైసీపి నాయకులు మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, చింతల పైడంనాయుడు, టీడీపి నాయకులు కరెడ్ల ఈశ్వరరావు, కోళ్ళ శ్రీను, గొరపల్లి రాము, పులిబంటి రాము, గొంప దుర్గాఉమేష్, కోరుపోలు అప్పారావు, బంగారు రమేష్, లెంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండురోజుల జాతీయ గిరిజన చిత్రకారుల సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ,మాన్సస్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదిచిత్తర నేషనల్ ట్రైబల్ పెయింటర్స్ కాన్క్లేవ్ పేరుతో రెండు రోజుల జాతీయ గిరిజన చిత్రకారుల సమ్మేళనం ఆదివారంతో ముగిసింది. ఈకార్యక్రమం ముగింపు సభలో ముఖ్యఅతిదిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ తంత్రవాహీ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఈరెండోరోజుల సదస్సు విజయవంతంగా ముగిసిందని, దీనిలో పద్మశ్రీ పురస్కార గ్రహీత దుర్గాభాయి వ్యయం, ఇరవై ఆరు రకాల గిరిజన చిత్రకారులు పన్నెండు రాష్ట్రాల నుంచి పాల్గొనడం జరిగిందని, దాదాపుగా ఐదు వందల మంది విజిటర్స్ సందర్శించడం జరిగిందని తెలిపారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిత్ర కారులకు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సదస్సు లో గోండ్, వార్లీ, పిథోర, కోలం, సోహ్రాయ్, ఖోవర్, కోయా, కురుంబా, తంగ్‌ఖుల్-నాగా, నాయకపోడు, సవర, సౌరా, మురియా, భిల్ మరియు మరిన్ని వంటి విభిన్న కళారూపాలకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన చిత్రకారుల ను ఐక్యం చేసిందని, విజయనగరం ప్రజలకు గిరిజన చిత్రాల పట్ల అవగాహన పెంపొందించుకొనే అవకాశం వచ్చిందని ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా అన్నారు. కార్యక్రమంలో మహారాజా స్కూల్ ఆఫ్ మానేజ్మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ ఎన్ రాజు, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ప్రమాచటర్జీ, డా.అప్పసాబ, డా. వెంకటేశ్వర్లు డా. నగేష్, డా. దేబంజన నాగ్, డా. దివ్య, డా.ఎన్ వి ఎస్ సూర్యనారాయణ, డా.కుసుమ్, ఇరు సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గిరిజన సాంప్రదాయిక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు.

## సాధికారిత వారోత్సవాల్లో మహిళలకు ప్రత్యేకంగా యోగ శిక్షణ : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో పోలీసు పరేడ్ గ్రౌండ్లో మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా యోగ తరగతులను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - యోగ అనేది శరీరానికి, మనస్సుకి, ఆత్మకు శాంతి కలిగించే ప్రాచీనమైన సాధన అని అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలను, ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ, హార్మోనల్ సవాళ్లను ఎదుర్కొంటారని, వాటిని అధిగమించడానికి యోగ సాధన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యోగాతో హార్మోనుల సమతుల్యత సాధించి థైరాయిడ్, ఇతర అనారోగ్య సమస్యలను అధిగమించ వచ్చునన్నారు. యోగాతో మహిళల్లో సహనశక్తి పెరుగుతుందని, ఆందోళన, ఒత్తిడి, నిద్ర సమస్యలు తగ్గి, మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు. నిరంతరం యోగ సాధన చేయడం వలన మహిళల్లో ఆలోచన శక్తి, ఏకాగ్రత పెరిగి, పనుల్లో మంచి నిర్ణయాలు తీసుకొంటూ, జీవితంలో సమర్ధవంతమైన వ్యక్తులుగా రాణిస్తారన్నారు. ప్రతీరోజూ యోగ సాధన చేయడంతో శారీక, మానసిక ఆనందాన్ని పొందవచ్చునన్నారు. మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఈ.నరసింహమూర్తి ఆధ్వర్యంలో యోగ శిక్షకులు మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా పీఎస్ సిఐ ఈ.నరసింహమూర్తి, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, ఎస్సైలు పద్మావతి, నరసింగరావు, ఎఆర్ఎస్ఐ కే.రమేష్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పండుగను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్ : కోరిన కోర్కెలు తీర్చి కల్పవల్లి జొన్నగుడ్డిలో వెలిసిన ఎల్లమ్మ తల్లి పండగ 6,7 తేదీలలో జరగనున్నందున పండగ ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జీవ బంధు లోగిశ రామకృష్ణ అన్నారు. జొన్నగుడ్డిలో కొలువై వున్న ఎల్లమ్మ తల్లి గుడివద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లోగిశ మాట్లాడుతూ మూడువందల సంవత్సరాల క్రితం నుండి చందక గురమ్మ ముత్తాతల నివాసం ఉన్న పాక ఇంటిలో పుట్ట రూపంలో స్వయంభూగా వెలుస్తానని కలలో చెప్పిన విధం గానే పుట్ట రూపంలో వెలసి పాము రూపంలో దర్శనం ఇస్తుంది అన్నారు.దీనిని జొన్నగుడ్డిలో ఉన్న పుట్టను వనం గుడిగా భావించాలని సంగీత కళాశాల వద్దనున్న ఎల్లమ్మ పుట్టను చదురు గుడిగా భావించాలని పూర్వీకులు చెప్పడం జరిగిందని అన్నారు. అప్పటి నుండి రెండు రోజుల పాటు పండగ నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు. 6వ తేదీన జొన్నగుడ్డి వనం గుడి నుండి ఘట్టాలుతో ఎల్లమ్మ తల్లి తిరిగే ప్రాంతాలలో ఘట్టాలను తిప్పి తల్లి కి శాంతి చేస్తారన్నారు. అలాగే రెండో రోజున వనం గుడి వద్ద ముర్రాట వేసి చదురు గుడి వద్ద సిరులు తిప్పి అనువంశిక పూజారి చందక త్రినాథ్ తేజ సిరిమాను అధిరోహించి గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి భక్తులుకు దర్శనం ఇస్తారన్నారు. కావున 6,7 తేదీలలో జరిగే ఎల్లమ్మ తల్లి పండగ జయప్రదం చేయాలని కోరారు. గోసంరక్షణ సమాఖ్య విజయనగరం పట్టణ అధ్యక్షులు మద్దిల సొంబాబు మాట్లాడుతూ విజయనగరం పట్టణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. ఆతల్లి చల్లనిచూపు ఎల్లవేళలా మనకు వుండాలని ఆరాధిస్తారు. ఎల్లమ్మ తల్లి సిరులరోజున జోగి దండి సాయంత్రం అమ్మవారికి సమర్పిస్తారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గో సంరక్షణ సమాఖ్య కార్య వర్గ సభ్యుడు కేవిఆర్ సత్యనారాయణ, జొన్నగుడ్డి కుల పెద్దల దుప్పాడ అప్పారావు, లోపింటి కళ్యాణ్, హరిదాసు సాయి, రెయ్యి రాజు ఇల్లా వెంకటేష్, తలే సురేష్, గుమ్మడి కాళి శంకర్. మహిళ నాయకులు మామిడి పైడమ్మ, రెయ్యి వరాలు, చందక పద్మ, చందక లక్ష్మి, ఇల్లా మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలి

**జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలు అందరికీ లభించాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ శ్రీనివాసరావు అన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర మహెూత్సవంలో భాగంగా ఆదివారం నాడు చీపురుపల్లిలో కుటుంబ సమేతంగా చిన్న శ్రీను అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు దేవాదాయ శాఖ అధికారులు గౌరవపూర్వకంగా జిల్లా పరిషత్ చైర్మన్ కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతూ అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి చిత్రపటాలను బహుకరిస్తూ గౌరవించారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు ప్రదీప్‌బాబు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) అమ్మవారికి పట్టు వస్త్రంలు సమర్పించి ఆదివారం దర్శనం చేసుకున్నారు.ముందుగా ఆలయ కమిటీ సభ్యులు సాదరస్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వారి పేరు మీద ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు స్థానిక నాయకులు ఇప్పిలి అనంతరం వలి రెడ్డి శ్రీనివాసు నాయుడు మీసాల వరహాల నాయుడు పత్తివాడ రాజారావు ఇప్పిలి గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పార్లమెంటు ఎదుట బ్యాంకు ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల మూడో తేదీన పార్లమెంటు ముందు ధర్నా చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్ బియు) పిలుపు ఇచ్చిందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజయనగరం రీజనల్ కార్యదర్శి ఆర్ రాజశేఖర్ తెలిపారు.యుఎఫ్ బియు పిలుపుమేరకు ధర్నాలో పాల్గొనేందుకు విజయనగరం రీజియన్ నుంచి ప్రతినిధి బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్లిందని చెప్పారు. అనేక బ్యాంకుల్లో సంవత్సరాల తరబడి ఉద్యోగ నియామకాలు జరగడం లేదని, ప్రధానమైన డిమాండ్లను కూడా పరిష్కరించడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుఫ్ బియు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 24,25 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె జరుగుతుందని చెప్పారు. విజయనగరం రీజనల్ పరిధిలో రెండు రోజుల సమ్మెను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాజశేఖర్ తెలిపారు. యుఎఫ్ బియు ఇచ్చిన ప్రధాన డిమాండ్లల్లో వారానికి అయిదు రోజుల పని దినాలను అమలు చేయాలని చెప్పారు. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను నిలుపుదల చేసి, శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక సర్వీస్ రూల్స్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**అమరావతి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బానుమూర్తి**

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో రెవిన్యూ హెూంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్, పట్టణ స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా అమరావతి జేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ భానుమూర్తి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్, పట్టణ స్థాయి కమిటీలు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పత్రిక కథనాల్లో ఆప్కాస్ రద్దు చేస్తామని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని ఆప్కాస్ రద్దు చేయడం జరిగితే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అంతకన్నా మెరుగైన వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఆర్ పాలసీ ,వార్షిక ఇంక్రిమెంట్ మెడికల్ లీవ్లు ఉద్యోగ భద్రత ఇవన్నీ ఏర్పాటు చేస్తారని కూటమి ప్రభుత్వంపై ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోటి ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి మహేంద్ర బాబు ఈ సందర్భంగా హెచ్ఆర్ పాలసీ ఇచ్చేలోపు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీను, ఏవి సిహెచ్ శేఖర్, ఆర్ శేఖర్, జనార్ధన్, శివకుమార్, రమణ, నారాయణరావు, రామ్ గోపాల్, పట్టణ స్థాయి అధ్యక్షుడిగా శంకర్ ప్రధాన కార్యదర్శిగా ఏ.అరుణ డివిజన్ స్థాయి అధ్యక్షుడిగా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా సతీష్ ఏర్పాటు చేశారు డివిజన్ పట్టణ స్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశాలమ్మ తల్లి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం : గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని రాజాం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ అన్నారు. ఆదివారం సంతకవిటి మండలం బిల్లాని జంక్షన్ వద్ద బొద్దూరు ఎంపిటిసి వల్లూరు గణేష్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామదేవత దేశాలమ్మ తల్లి ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి ఎమ్మెల్యేకు అమ్మవారి ఆశీస్సులు అందించారు. గ్రామ దేవతల కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే కొండ్రు మురళిమోహన్ తెలిపారు.

## వైస్ ఎంపీపీకి మాతృ వియోగం

విశాలాంధ్ర-వంగర : వంగర వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావు(తల్లి) మాతృమూర్తి కిమిడి అమ్మడమ్మ(85) మరణించారు. ఆదివారం ఆమె స్వగ్రామం తలగాం గ్రామంలో కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించటంతో, సాయంకాలం అంత్యక్రియలు చేయగా, ఈ అంత్యక్రియల్లో రాజాం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జీ డాక్టర్ తలే రాజేష్, ఎంపీపీ సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన మండలంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని డా. అల్లు ఆనందరావు క్లినిక్ వద్ద ఆదివారం విజయనగరంకు చెందిన మహేంద్ర హాస్పటల్, విశాఖకు చెందిన అపోలో ఆసుపత్రి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం అయింది. ఈశిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణురాలు డా. దరిమిరెడ్డి అనూరాధ హాజరై రోగులను పరీక్షించారు. మొత్తం 68 మంది రోగులు హాజరై ఆరోగ్య తనిఖీలను చేయించుకున్నారు. రోగులకు 2డి యూకో, ఈసిజి, ఆర్‌బిఎస్, బిపి షుగర్స్ పరీక్షలను ఉచితంగా చేసారు. గుండెకు సంభందించిన సమస్యలపైనా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అవగాహన కల్పించారు. ప్రస్తుతం గుండె వ్యాధులు ఎక్కువవుతున్న నేపధ్యంలో ఇటువంటి వైద్యశిబిరాలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. ఈకార్యక్రమంలో భాగంగా రోగులకు ఉచితంగా మందులను అందజేసారు. కార్యక్రమంలో డా.అల్లు హేమంత్, డా. అల్లు ఆనందరావు, పి. అప్పలనాయుడు, జి. మహేష్,రామకృష్ణ, రెడ్‌క్రాస్ ఎం.సి మెంబర్ బాలమురళి , మహేంద్ర హాస్పటల్ ఎఇ పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే యమలోకమే...

**రక్షణ కంచె ఏర్పాటు చేయని ఎస్‌కే సర్వాగి మైనింగ్ యాజమాన్యం**

**చోధ్యం చూస్తున్న అధికారులు... బెంబేలెత్తుతున్న కొత్తకర్ర గ్రామస్తులు**



విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో కొత్తకర్ర గ్రామ శివారులో గత 50 సంవత్సరాల నుండి ఎస్ కే సర్వగీ యాజమాన్యం వారు మ్యాంగనీస్ మైనింగ్ జరిపి గనిబంటాలు తవ్వారు. అయితే గత నాలుగైదు సంవత్సరాల నుండి మైనింగ్ మూతపడింది. మైనింగ్ జరిపినన్న కాలము గనిబంటా చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేశారు. ఎప్పుడైతే మైనింగ్ పనులు నిలిపి వేశరో రక్షణ కంచెను తొలగించారు. దీంతో ఇటీవల గ్రామానికి సంబంధించిన మూగజీవులు గని లోయలో పడి మరణించాయి. పాఠశాల సెలవు దినాల్లో గ్రామానికి సంబంధించిన విద్యార్థులు అటువైపుగా వెళుతున్నారు. ఏక్షణాన ఏప్రమాదం ముంచుకొస్తుందో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే యాజమాన్యంతో మాట్లాడి అధికారులు రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిందిగా చుట్టుప్రక్కల గ్రామస్తులు కోరుతున్నారు.